నిర్లక్ష్యానికి రెండేళ్లు..

- బాల్కొండలో మురికి కాలువ పనుల్లో నాణ్యత లోపం
- వర్షానికి నేల కూలిన సీసీ డ్రెయినేజీ
- పట్టించుకోని పాలకులు


రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు


బాల్కొండలో రోడ్డు పక్కన ఓ వైపు కూలిన సీసీ డ్రెయినేజీ

బాల్కొండ : మండల కేంద్రంలో ఏబీనగర్ వెళ్లే రోడ్డు పక్కన ఆర్అండ్బీ అధికారులు సీసీ డ్రెయినేజీని 2022లో నిర్మించారు. నిర్మించిన నాలుగు నెలలకే వర్షాలకు సీసీ డ్రెయినేజీ ఓ వైపు నేల కూలింది. దీంతో దానిని అలాగే వదిలేశారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. సీసీ డ్రెయినేజీలో మొత్తం తుంగ మొలకెత్తినా పూడిక తొలగించడం లేదు. కారణం కూలిన సీసీ డ్రెయినేజీ ఎక్కడ కనిపిస్తుందోనని అధికారుల ఆందోళనతో పూడిక సైతం తొలగించడం లేదు. 2022లో బాల్కొండ మండల కేంద్రంలో పాత జాతీయ రహదారి–44 వెడల్పుతో పాటు, రోడ్డు మధ్యన సెంట్రల్ లైటింగ్ నిర్మాణం, బాల్కొండ మండల కేంద్రం చుట్టూ బైపాస్ రోడ్డు నిర్మాణానికి రూ. 8 కోట్ల నిధులను నాటి ప్రభుత్వం మంజూరు చేసింది. దాంట్లో భాగంగానే బైపాస్ రోడ్డు పక్కన సీసీ డ్రెయినేజీని వేసవి కాలంలో నిర్మించారు. వర్షాకాలంలో కురిసిన రెండు భారీ వర్షాలతో నీటి ప్రవాహానికి ఓ వైపు డ్రెయినేజీ గోడ నేల కూలింది. నాటి నుంచి అటు వైపు చూసే వారు కరువయ్యారు. అప్పుడు అధికార పార్టీ నాయకుల బినామీనే కాంట్రాక్టర్ కావడం వల్ల పనుల్లో నాసిరకం ఎక్కువైందని ఆరోపణలు చేపట్టారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి వచ్చే వర్షాకాలం నాటికి సీసీ డ్రెయినేజీకి మరమ్మతులు చేపట్టాలని మండల వాసులు కోరుతున్నారు.

డ్రెయినేజీ నిర్మాణం కరువు

జాతీయ రహదారి–44 రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. కానీ రోడ్డు పక్కన డ్రెయినేజీని నిర్మించడం మరిచారు. దీంతో రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. రెండేళ్లుగా దుకాణదారులు దుకాణం ఎదుట నుంచి మురికి నీటిని ఎత్తిపోసుకోవాల్సి వస్తోంది. అయినా పాలకులు పట్టించుకోవడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి సీసీ డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఉన్నతాధికారులకు నివేదించాం

జాతీయ రహదారి–44 పక్కన సీసీ డ్రెయినేజీ నిర్మాణానికి ఉన్నతాధికారులకు విన్నవించాం. అధికారులతో మాట్లాడి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. – నాందేవ్, డీఈ ఆర్అండ్బీ, బాల్కొండ

హరితహారం చెట్లపై గొడ్డలివేటు


పడగల్ రహదారిలో నరికివేసిన హరితహారం చెట్లు

వేల్పూర్: మండలంలోని పలు గ్రామాల్లో రహదారుల వెంట ఉన్న హరితహారం చెట్ల నరికివేత యథేచ్ఛగా కొనసాగుతోంది. ఒకవైపు ట్రాన్స్కోవారు కరెంటు సరఫరాకు అడ్డు వస్తున్నాయని నరికేస్తుండగా, మరోవైపు తమ పంటకు నీడను కల్పిస్తూ దిగుబడిని తగ్గిస్తాయని ఆరోపిస్తూ రైతులు చెట్లను నరికేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వం హరితహారం మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ కనబరచి పెంచగా, వాటి నిర్వహణను ప్రస్తుతం పట్టించుకునేవారు లేక ఎవరికి వారు ఇష్టారీతిగా నరికేస్తున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఏ ఒక్క మొక్కను ధ్వంసం చేసినా, చెట్టును నరికినా జీపీ కార్యదర్శులు, మండల అధికారులు జరిమానా విధించేవారు. ప్రస్తుతం మండల స్థాయి అధికారులు, జీపీ కార్యదర్శులు, ఇతర సిబ్బంది ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఉండడంతో చెట్లపై దృష్టి కొరవడినట్లు స్పష్టమవుతోంది.

తడి-పొడి విధానం పాటించాలి


రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో

కమ్మర్పల్లి: రైతులు వరి సాగులో తడి–పొడి విధానం పాటిస్తే ప్రయోజనం చేకూరుతుందని కమ్మర్పల్లి మండల వ్యవసాయాధికారి రమ్యశ్రీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నర్సాపూర్లో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరి సాగులో తడి–పొడి విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరిలో కలుపు తొలగించుకున్న తర్వాత పొట్ట దశ వరకు ఉన్న సమయంలో ఎక్కువ నీరు అవసరం ఉండదని తెలిపారు. ఈ విధానంతో చేనుకు నీరు అవసరం ఎక్కువగా ఉండది కాబట్టి తడి, పొడి విధానం పాటించి యాసంగిలో చివరి దశ వరకు నీరు అందించవచ్చని తెలిపారు. అనంతరం రైతులకు ఏడబ్ల్యూడీ పైపులు అందించారు. ఫౌండేషన్ ప్రతినిధులు చింత శ్రీను, మహేందర్, రైతులు సంజీవ్, రమేశ్, ఎర్రన్న, లింబన్న, ప్రవీణ్, బుచ్చన్న, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ నిలిపివేయాలని వినతి


వినతిపత్రం అందజేస్తున్న ఆర్మూర్ నాయకులు


వినతిపత్రం అందిస్తున్న బోధన్ నాయకులు

ఆర్మూర్టౌన్/ బోధన్/ పెర్కిట్/ కోటగిరి: ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలని ఆర్మూర్లోని పోచమ్మ గైని ఆర్మూర్ అంబేద్కర్ మాల సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్కు సభ్యులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాల సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సుక్క నాగరాజు, కార్యదర్శి కొంతం పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలని బోధన్కు చెందిన మాల మహానాడు, ఆర్మూర్ డివిజన్ మాలల ఐక్య వేదిక నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్కు సంఘ సభ్యులు, నాయకులు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి, ఉపాధ్యక్షుడు కారం స్వామి, నాయకులు, ఆర్మూర్ డివిజన్ మాలల ఐక్య వేదిక నాయకులు ఫత్తేపూర్ సాయన్న, పింజ పెద్ద భోజన్న, పింజ భూమేశ్వర్ తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణను నిలిపివేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ కోటగిరి మండల నాయకులు జిల్లా కేంద్రంలో ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్కు వినతిపత్రం అందజేశారు. మాజీ సర్పంచులు ఆనంద్, హన్మంతు, సాయిలు, దినేశ్, రాజేశ్, హరిదాస్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ డీఈని కలిసిన సభ్యులు



ఆర్మూర్టౌన్: పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో గురువారం డీఈ పీవీ రాజేశ్వర్ను ఎస్సీ, ఎస్టీ 621/14 యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈ రాజేశ్వర్, ఏడీఈ కృష్ణ, ఏవో మోహన్లకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ 621/14 అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

కిసాన్ సమ్మాన్ నిధి లబ్ధిదారుల గుర్తింపు



వేల్పూర్: మండలంలోని పడగల్లో గురువారం కేంద్రప్రభుత్వం అందించే కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా లబ్ధి పొందే రైతుల వివరాలను ఏఈవో సాయిరాం గుర్తించారు. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా గుర్తింపు పొందిన రైతులకు కేంద్రం ఏటా రూ. 6 వేలు ఇస్తున్న విషయం విధితమే. లబ్ధిపొందే రైతులు జీవించి ఉన్నారా? మరణించారా అని ధ్రువీకరించేందుకు గుర్తింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



ఆర్మూర్టౌన్: ఆర్మూర్ న్యాయవాద బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం జిల్లా కేంద్రంలో జిల్లా జడ్జి కుంచాల సునీతను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య, ఉపాధ్యక్షుడు శంకర్, దేవరశెట్టి, తుమ్మ సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



పెర్కిట్: ఆర్మూర్ పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు పట్వారి తులసి కుమార్ను ప్రవాస భారతీయుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహ నాయుడు గురువారం మామిడిపల్లిలో ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన పట్వారి తులసి కుమార్ ఇటీవల జాతీయ భారత సేవా రత్న అవార్డును అందుకున్నారు. దీంతో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దక్షిణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

రుద్రూర్: మండల కేంద్రంలో గురువారం అమ్మనాన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పేదలకు చలి నుంచి ఉపశమనం కల్పించడానికి గ్రామంలోని 20 మంది వృద్ధులకు దుప్పట్లు అందజేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసుబాబు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు రత్నవేణి, శ్యామల, మాజీ సర్పంచ్ ఇందూర్ చంద్రశేఖర్, మేక వెంకటేశ్వరరావు, ఆలయ పూజారులు శివప్పా, యువరాజప్పా తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

బాల్కొండ: హైదరాబాద్లో ఈ నెల 8న చేపట్టే బీసీ విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్లను బీసీ సంఘం మండల నాయకులు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యాగ శేఖర్, సభ్యులు మనోహర్, మహేశ్, రుచిత్, కార్తీక్, నితిన్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

అరవింద్గౌడ్కు అభినందనలు

వేల్పూర్: జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో సైంటిస్టుగా పనిచేస్తూ ఇటీవల డాక్టరేట్ పొందిన వేల్పూర్ వాసి అరవింద్గౌడ్ను గ్రామస్తులు గురువారం వేల్పూర్లోని ఆయన నివాసంలో కలిసి అభినందించారు. కార్యక్రమంలో వేల్పూర్ మాజీ సర్పంచ్ తీగెల మోహన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్గౌడ్, మహేందర్గౌడ్, నాయకులు ఉన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

ఆర్మూర్టౌన్: ప్రతిఒక్కరూ అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి మధుసూదన్రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థులకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వంట గ్యాస్ సిలెండర్కు మంటలు అంటుకుంటే ఏ విధంగా ఆర్పాలో విద్యార్థులతో చేసి చూయించారు. కార్యక్రమంలో హెచ్ఎం రజని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెంజల్ కేజీబీవీ తనిఖీ

రెంజల్: మండల కేంద్రంలోని కేజీబీవీని ఇన్చార్జి తహసీల్దార్ శ్రావణ్కుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదిని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో టీచింగ్ స్టాఫ్ లేనందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. పదోతరగతి విద్యార్థులకు నష్టం కలుగకుండా విద్యాశాఖ చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ


కోటగిరిలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు


ముప్కాల్లో..


పోతంగల్లో..

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ను తహసీల్దార్ గంగాధర్, ఎంఈవో ఎన్ శ్రీనివాస్రావు గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో బర్ల సాయిలు, డి ఉదయ చందర్, గంగారాజు, శానం సాయిలు, యు సుధీర్, హర్షద్ హుస్సేన్, కృష్ణ మోహన్, ఎండీ పాషా, ఎం రాజు, సుమన చరిత తదితరులు పాల్గొన్నారు.

ముప్కాల్లో..

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఆర్టీయూ నూతన క్యాలెండర్ను ఎంఈవో జక్కుల రవి ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొత్తపల్లి శ్రీనివాస్, గౌస్మొయినొద్దీన్, నవీన్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

పోతంగల్లో..

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్ను తహసీల్దార్ జె మల్లయ్య, ఎంఈవో లోల శంకర్, కాంప్లెక్స్ హెచ్ఎం సాయిలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీనివాస్రెడ్డి, నాగనాథ్, ప్రశాంత్ కిరణ్ బాబు, శ్రీరామ్, హన్మాండ్లు, అబ్దుల్ ఖాదర్, రామారావు, అంజాద్, ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్మర్పల్లిలో..

కమ్మర్పల్లి: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ నూతన క్యాలెండర్ను ఏఎంసీ చైర్మన్ నర్సయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆంధ్రయ్య, చంద్రశేఖర్, అంజాద్ సుల్తాన్, హెచ్ఎంలు సాయన్న, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ సేవాసమాజ్ ఆధ్వర్యంలో..

బోధన్టౌన్: బోధన్ పట్టణ బ్రాహ్మణ సేవా సమాజ్ నూతన క్యాలెండర్ను ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాస్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటనారాయణ, ప్రవీణ్ మహారాజ్, వైద్య ఉమానంద్, ఐనంపుడి చక్రవర్తి, విజయ సాయి ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, వైద్య మనోజ్కుమార్, రామారావు, మదన్రావు, అశోక్రావు కులకర్ణి, వినోద్ పట్వారి, యోగిరాజు తదితరులు పాల్గొన్నారు.


కమ్మర్పల్లిలో..


క్యాలెండర్ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ శ్రీనివాస్

ఇస్కాన్ కేంద్రంలో పూజలు



ఆర్మూర్టౌన్: పట్టణంలోని ఇస్కాన్ కేంద్రాన్ని భక్తి విజ్ఞ వినాశ నరసింహ మహరాజ్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు భక్తులు ఘన స్వాగతం పలికారు. శ్రీకృష్ణ భగవానునికి ప్రత్యేక పూజలు చేశారు. సాధు సాంగత్యం, కీర్తనలు, ప్రవచనాలు, మహా హారతి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఇస్కాన్ రామానంద రాయ ప్రభుజీ మాట్లాడుతూ.. నర్సింహ మహరాజ్ క్రిస్టియన్ మతంలో పుట్టినా దేశ సనాత ధర్మంపై ఆసక్తితో 45 ఏళ్లుగా భారతదేశంలో ఉంటూ జీవితాన్ని కొనసాగిస్తు హరినామ సంకీర్తనలు, ప్రవచనాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఇస్కాన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలలో పీజీ సీటు సాధించిన మానస



పెర్కిట్: ఆర్మూర్ పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ మానస గణేశ్ కుమార్తె మానస పీజీ మెడికల్ ప్రవేశ పరీక్షల్లో 287 ర్యాంకు సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు సాధించారు. గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసిన మానస కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వారు బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో 287 ర్యాంకు సాధించారు. ఉస్మానియా మెడికల్ కళాశాలలో డర్మటాలజీ విభాగంలో సీటు సాధించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎం రేవంత్ను కలిసిన నాయకులు

బాల్కొండ: హైదరాబాద్లో సీఎం రేవంత్రెడ్డిని డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు ముత్యంరెడ్డి, కొత్తింటి ముత్యంరెడ్డి, వెంకటేశ్గౌడ్, జైడి రవి ఉన్నారు.

పొలంబాట పట్టిన విద్యార్థులు



కమ్మర్పల్లి: మండల కేంద్రంలోని ఉషాజ్యోతి పాఠశాల విద్యార్థులు గురువారం పొలంబాట పట్టారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు వరి పంట చేను వద్దకు చేరుకొని పాఠ్య పుస్తకంలో ఉన్న సమాచారం ప్రకారం రైతులను పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కరస్పాండెంట్ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

భవనం కేటాయించాలి

రుద్రూర్: పోతంగల్ మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్లు, రిటైర్డ్ ఉద్యోగులకు ప్రభుత్వ భవనం కేటాయించాలని గురువారం బోధన్ సబ్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. పోతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో పంచాయతీ రాజ్ ప్రభుత్వ భవనం నిరుపయోగంగా ఉందన్నారు. తమ సమస్యలు చర్చించుకుని పరిష్కారించుకోవడానికి అనుకూలంగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ దిశగా యోచించాలని సబ్ కలెక్టర్కు విన్నవించామని తెలిపారు.

విద్యార్థులకు గ్లాసుల పంపిణీ

వర్ని: మండలంలోని వడ్డేపల్లి తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వర్ని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం మ్యాట్లు, గ్లాసులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వర్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఠాగూర్, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శివరాజు, ఎంఈవో సాయన్న, పాఠశాల హెచ్ఎం మాధవి పాల్గొన్నారు.

పుష్కరక్షేత్రాన్ని సందర్శించిన అదనపు డీసీపీ



రెంజల్: కందకుర్తి త్రివేణి సంగమ పుష్కరక్షేత్రాన్ని అదనపు డీసీపీ బస్వారెడ్డి గురువారం సందర్శించారు. కందకుర్తి గ్రామంలోని ఆలయాల చరిత్రను అడిగి తెలుసుకున్నారు. త్రివేణి సంగమానికి వచ్చిన పేరు ఇక్కడ కలిసే నదుల వివరాలను స్థానిక ఎస్సై సాయన్న ఆయనకు వివరించారు. గోదావరి నదితో పాటు స్థానిక విశిష్టతను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెంజల్ స్టేషన్ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట బోధన్ ఏసీపీ శ్రీనివాస్, ఎస్సై సాయన్న ఉన్నారు.

సంక్షిప్తం

ముప్కాల్ను పరిశీలించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్

బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీని హైదరాబాద్ నుంచి వచ్చిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ గురువారం పరిశీలించారు. ఎస్సీ ఉపవర్గీకరణపై జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన బహిరంగ విచారణకు వచ్చిన హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ సభ్యులు ముప్కాల్ను పరిశీలించారు. స్థానికులతో కలిసి వారి స్థితిగతులను, ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిపొందుతున్న కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నా రు. వారి వెంట ఎస్సీ కులాల అభివృద్ధి సంస్థ అదనపు డైరెక్టర్ శ్రీధర్, ఆర్మూర్ ఆర్డీవో రాజుగౌడ్, డీఎస్డీవో నిర్మల ఉన్నారు.

తహసీల్ కార్యాలయ సిబ్బంది ఔదార్యం

కమ్మర్పల్లి: మండల తహసీల్ కార్యాలయ సిబ్బంది కలెక్టర్ రాజీవ్గాంధీకి దుప్పట్లు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూలబొకేలు, శాలువాలు కాకుండా వినూత్నంగా పేదలకు ఉపయోగపడే దుప్పట్లు అందజేశారు. సిబ్బంది సహకారంతో దుప్పట్లు కొనుగోలు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

క్రీడల్లో రాణించాలి

మాక్లూర్: ప్రాథమిక విద్య నుంచి చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే మంచి భవిష్యత్తు లభిస్తుందని ఏఎస్సై గంగాధర్ అన్నారు. డిసెంబర్ 27 నుంచి 31వ వరకు నిర్వహించిన 38వ క్రిస్మస్ ఫెస్టివల్ టోర్నీ కప్ ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం గెలుపొందిన విజేత జట్లకు ట్రోఫీలను అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ ప్లాంకిన్, చరణ్, చాలా మోహన్, ప్రసాద్, రాజు, సునీల్, ప్రశాంత్, రత్నయ్య, నవీన్ పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన సమ్మె


బోధన్: రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ హమాలీలు, స్వీపర్లు తమ డిమాండ్ల సాధనకు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండో రోజు కొనసాగించారు. పట్టణ కేంద్రంలో హమాలీలు సమ్మె శిబిరం ఏర్పాటు చేసుకుని మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్నాయకులు మాట్లాడుతూ.. తాము సివిల్ సప్లయ్ కార్పొరేషన్లో హమాలీలుగా కొన్నేళ్ల నుంచి పని చేస్తున్నామని, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధర కనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. హమాలీలు, స్వీపర్లు పాల్గొన్నారు.

ఆలిండియా డిమాండ్డేను విజయవంతం చేయాలి



కమ్మర్పల్లి: కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న జిల్లా కేంద్రంలో నిర్వహించే ఆలిండియా డిమాండ్ డేను విజయవంతం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేశ్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐఎంఎల్ మాస్లైన్ ప్రజాపంథా కార్యాలయంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. నాయకులు బాలయ్య, అశోక్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1	క్రావెన్ ది హంటల్ (తెలుగు)-12.10, 6.35, 9.30 బేబీజాన్(హిందీ) - 3.05
స్క్రీన్-2	మార్కో (తెలుగు) - 10.00, 1.05, 7.05, 10.10 మ్యాక్స్ (తెలుగు) - 4.10
స్క్రీన్-3	పుష్ప-2 (తెలుగు) - 12.00 ముఫాసా (తెలుగు) - 4.25, 7.15, 10.05
స్క్రీన్-4	ముఫాసా (తెలుగు) - 10.45 పుష్ప2 - 1.35, 6.00, 10.25

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాక్స్ (తెలుగు)-10.20 10.40 పై (తెలుగు) - 12.55 మార్కో (తెలుగు) - 4.05 పుష్ప-2 (తెలుగు)-6.55
స్క్రీన్-2	ముఫాసా(తెలుగు)3డీ-10.35 మాక్స్ (తెలుగు) - 1.05 పుష్ప-2 (తెలుగు) - 3.45 మార్కో -7.40, 10.35
స్క్రీన్-3	పుష్ప-2(తెలుగు)-1.05 9.50 ముఫాసా 3డీ- 5.00, 7.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	పుష్ప-2 (తెలుగు) - 10.20, 2.45 మార్కో (తెలుగు) - 7.10 ముఫాసా (3డీ ఇంగ్లిష్) - 10.15
స్క్రీన్-2	ముఫాసా (3డీ తెలుగు) -11.00, 1.50, 4.40, 7.30 పుష్ప-2 (హిందీ) - 10.20
స్క్రీన్-3	మార్కో (తెలుగు) - 11.05 పుష్ప-2 (హిందీ) - 2.10 పుష్ప-2 (తెలుగు) - 6.15 బేబీజాన్ (హిందీ) - 10.40
స్క్రీన్ -4	క్రావెన్ ది హంటల్(తెలుగు) - 11.00 7.55 క్రావెన్ ది హంటల్ (ఇంగ్లిష్) - 5.00 మార్కో(తెలుగు) - 1.55, 10.50
లలితామహల్	యుఐ (తెలుగు) - 11.15, 2.15 విడుదల2 (తెలుగు) - 6.15,9.15
దేవి	మార్కో-11.00 2.15 6.10 10.10
నటరాజ్	మ్యాక్స్ (తెలుగు) - 2.00, 9.00 క్రావెన్ ది హంటల్(తెలుగు)- 11.00 6.00
విజయ్	పుష్ప-2 (తెలుగు) - 10.30, 2.15, 6.10, 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,200	వెండి(కిలో)	91,000
22 క్యారెట్స్	73,075		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్లెస్	200	మటన్	800